


# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 22 - ఏప్రిల్ - 2026

4 పేజీలు





# ఘనంగా శంకరాచార్య జయంతి మహోత్సవాలు

## శారద పీఠం తిరుపతి శాఖ అధ్యక్షులు జి. ఎల్. మనోహర్





**తిరుపతి ఏప్రిల్ 21 మనం న్యూస్ :** జగద్గురు శ్రీ శ్రీ శంకరాచార్య జయంతి ని పురస్కరించుకుని శ్రీ శారదా పీఠం శృంగేరి మఠంలో ఐదు రోజులు పాటు శ్రీ శ్రీ శంకరాచార్య జయంతి మహోత్సవాలు ను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక రాముల వారి ఉత్తర మాడా వీధి శారదాపీఠం శృంగేరిలో జగద్గురువు శ్రీశ్రీ శంకరాచార్య జయంతి మహోత్సవాలును శారదాపీఠం సింగేరి తిరుపతి శాఖ అధ్యక్షులు జి ఎల్ మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా బిజెపి నాయకులు అజయ్ కుమార్ ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం పంచామృత అభిషేకం ఏకాదశి రుద్రాభిషేకం తోపాటు ఉదయం 6 గంటల నుంచి రెండు గంటల వరకు అలాగే సాయంకాలం ఆరు గంటలకు పల్లకి ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా వెంకటరామయ్య శర్మతో ప్రవచనములు, అలాగే ఋగ్వేదం, శుక్ల యధర్మవేదం, సామవేదం , కృష్ణవేదం, ఆదర్శన వేదం ,వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఏప్రిల్ 18వ తేదీ నుంచి విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం అఖండ దీప స్థాపనము శ్రీ శంకరాచార్యులు వారి అభిషేకము అర్చన లతో మొదలయ్యి 19వ తేదీ కుప్పా విశ్వనాథ శర్మ పర్యవేక్షణలో అస్త్ర సభ నిర్వహించారు 20వ తేదీ అభిషేకము మరియు అర్చన నిర్వహించారు. 21వ తేదీ మహా న్యాస సంపూర్ణ రుద్రాభిషేకము స్వామివారికి విశేషాలంకరణ ఉత్సవమూర్తుల పల్లకి ఊరేగింపు సేవ కోటా సరస్వతీ ప్రసాద్ మరియు వారి బృందం చే అన్నమాచార్య గానులహరి వంటి కార్యక్రమాలు నిర్వహించి మంగళహారతితో ముగించారు .ఈ కార్యక్రమంలో శారదపీఠం శృంగేరి తిరుపతి శాఖ ధర్మాధికారి, మాజీ వైస్ ఛాన్సలర్ రాళ్లపల్లి రామ్మూర్తి.అలాగే సభ్యులు కృష్ణమూర్తి , సురభి మురళి, నడింపల్లి కృష్ణ , పూర్ణచంద్రరావు, శ్రీనివాసు మూర్తి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు .

# పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధవహించాలి

## డి.పిఓ .రవికుమార్



**పూతలపట్టు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని టిపిఓ రవికుమార్ పేర్కొన్నారు మంగళవారం పూతలపట్టు మండలం కొత్తకోట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపన పారిశుధ్యం కార్యక్రమం చేపట్టారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డిపిఓ రవికుమార్ మండల అభివృద్ధి అధికారి నాగరాజు మాట్లాడుతూ మండలములో పంచాయతీ సిబ్బంది ప్రతి పంచాయతీకి వెళ్లే గ్రామాలను సందర్శించి పారిశుధ్యం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు గ్రామాల్లో అధిక చెత్త పేరుకుపోవడం వలన తద్వారా దోమలచేరి ప్రజలు రోగాల బారిన పడే ఆస్పత్రులు పాలవుతున్నారన్నారు అందువలన ఎప్పటికప్పుడు వీధుల్లో పడి ఉన్న చెత్తకుప్పలను పంచాయతీ ట్రాక్టర్ ద్వారా తొలగించి డంపింగ్ యార్డ్ కి తరలించని ఆయన కోరారు ఎప్పటికప్పుడు పంచాయతీలో గ్రామస్తులతో భాగస్వామి వీధుల్లో పడి ఉన్న చెత్త సేకరించి పంచాయతీ వారు ఏర్పాటు చేసిన చెత్తకుండీలలో రాయవలసి ఉంటుందని ఆయన తెలిపారు దీనిపై పంచాయతీ కార్యదర్శులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జరీనా కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే తాటతీస్తా...!

## బాల్యవివాహాలు అరికట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే--!

## ఆకతాయి యువకుల భరతం పడతా

## పూతలపట్టు,సిఐ గోపి.

**పూతలపట్టు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఫోక్సో కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తానని పూతలపట్టు సీఐ గోపి తీవ్రంగా హెచ్చరించారు మంగళవారం పూతలపట్టు మండల అభివృద్ధి కార్యాలయ ఆవరణం నందు సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న చట్టాలపై అవగాహన కార్యక్రమం సీఐ గోపి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు భారతి రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా సిఐ గోపి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మైనర్ బాలికలపై అత్యాచారం చేస్తే భారత చట్టాల ప్రకారం అలాంటి వారిపై చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామన్నారు బాధ్యత నైతికత చట్టపరిమితులు ఇవన్నీ పాటించాల్సిన బాధ్యత పిల్లల తల్లితండ్రు ధని విద్యార్థులు భద్రత లో ఎలాంటి రాజి ఉండకూడదని అన్నారు అదేవిధంగా మహిళల పట్ల ఆకతాయి యువకులు హేళన చేసిన ఆ మర్యాదగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు సమాజానికి అనుకూలంగా మహిళలు కూడా మారాలని ఆయన తెలిపారు ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు ఒంటరిగా వెళుతున్న ఆడపిల్లలను వేధించడం కించపరిచే మాట్లాడడం వంటివి చేయరాదన్న ఇలాంటి సంఘటనలకు ఎవరైనా పాల్పడితే మహిళలు భయపడకుండా సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు ముఖ్యంగా ఆడబిడ్డల తల్లులు తెలుసుకోవలసిన విషయం ఏమనగా బాల్య వివాహాలు చేయరాదన్నారు చిన్నతనములో బాల్య వివాహ చేయడం వలన గర్భం దాల్చి బిడ్డను కనలేక రానం మీదకు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు ముఖ్యంగా తల్లిదండ్రులు బంధుత్వం పోతుందని ఉద్దేశంతో మేనరికపుపెళ్లి 30 సంవత్సరాల దాటిన వారికి ఇచ్చి వివాహాలు చేయడం చాలా తప్పు అన్నారు ధైర్యం స్పర్శ కార్యక్రమంలో భాగంగా సమస్య ఉన్న చోట సొంత గ్రామానికి వెళ్లే మహిళలు రహదారిలో చీకటిగా ఉన్నట్లయితే వారికోసం విద్యుత్తులో ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పోలీసులు ఎప్పటికప్పుడు మండలంలో ఏదో ఒక రూట్లో పర్యవేక్షణ చేస్తూ ఉంటారని ముఖ్యంగా ఆడబిడ్డలకు ఎలాంటి సమస్యలు రానీయకుండాపర్యవేక్షణ చేస్తూ వారికి రక్షణగా ఉంటామని ఆయన తెలిపారు ముఖ్యంగా యువత గంజాయి కలవాటు పడి ఆ మత్తులో వాళ్లు ఏమి చేస్తున్నారు వారికే తెలియకుండా కొన్ని అనర్థాలకు దారి తీస్తూ జైలు ఫాలు అవుతున్నారని స్కూటర్ రైడింగ్ హెల్మెట్ లేని ప్రయాణం చేయడం వలన యువకులు మృత్యువాత పడుతున్నారన్నారు అదేవిధంగా పేకాట రాయుళ్లు వాటిని వదిలిపెట్టి మంచి మార్గంలో నడవవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు మహిళలు చిన్నపిల్లలు పట్ల జరిగే సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల వినియోగం దీని వలన కలిగే నష్టాలు రోడ్డు ప్రమాదాలు ఉపయోగంపై పోలీసులు ప్రజల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలపై ఆయన అవగాహన కల్పించారు ఆడబిడ్డలు జన్మిస్తే ఎన్నో కష్టాలు పడవలసిన ఉంటుందని అలాంటి ఆపదలు పడకుండా ఉండాలంటే సమాజంలో గౌరవముగా బ్రతకాలంటే తల్లిదండ్రులు చెప్పిన మాటలు వింటూ బుద్ధిగా చదువుకునీ తల్లిదండ్రులు కుదరచిన పెళ్లిళ్లు చేసుకుని సుఖసంతోషా జీవితాన్ని గడపల్సిన అవసరం ఉందన్నారు 18 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలు వచ్చే వరకు ఎంత నిర్మలంగా ఉంటామో అంతే నిర్మలంగా చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటే జీవితాంతం సుఖంగా బ్రతక వచ్చిననే ఆయన మహిళలకు సూచించారు ముఖ్యంగా ఆకతాయి యువకులకు హెచ్చరిక లు జారీ చేశారు ఆకతాయి యువకులపై ఎలాంటి చిన్న చిన్న గంజాయి మత్తుకు మాదకద్రగాలకు గుట్కాలు అలవాటు పడి చిన్నచిన్న గొడవలు పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన మరోసారి వారిని హెచ్చరించారు కన్నతల్లిదండ్రులు పిల్లలను కట్టడిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో ఏఎస్ఐ రాజేంద్ర సిబ్బంది జ్యోతి రాజేంద్రఐ సి డిఎస్ సూపర్వైజర్ రమాదేవి భారతి పోలీస్ సిబ్బంది మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడికి బర్తడే విషెస్ తెలిపిన పీలేరు కూటమి నాయకులు



**పీలేరు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు పీలేరు కి చెందిన ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, ఏఎంసీ డైరెక్టర్ కలప రవి, ఏఎంసీ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు , జనసేన గాలి మహేష్ మంగళవారం ఆయన స్వగృహంలో హరిప్రసాద్ ను కలిసి దుశ్యాలవా కప్పి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భగవంతుని ఆశీస్సులు అండదండలు ఎప్పుడూ ఉండాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నామని అన్నారు.

# శ్రీవారి సేవ చేయడం అదృష్టం : టిటిడి ఈవో ఎం. రవిచంద్ర

## ఘనంగా జాతీయ పౌర దినోత్సవం నిర్వహణ




**తిరుపతి, ఏప్రిల్ 21, మనం న్యూస్:** తిరుమల శ్రీవారి సేవ చేసే అవకాశం రావడం ఎంతో అదృష్టమని టిటిడి ఈవో ఎం. రవిచంద్ర అన్నారు. తిరుపతి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో మంగళవారం జాతీయ పౌర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి,జేఈవోలు వి. వీరబ్రహ్మం,డా.ఎ.శరత్, సివిఎస్వో కె.వి. మురళీకృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులకు ఆధ్యాత్మిక భావంతో పాటు సమిష్టి భావనతో ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. జాతీయ పౌర దినోత్సవం కేవలం సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకే కాకుండా ప్రతి ఒక్కరికీ సంబంధించినదని తెలిపారు. అందరూ స్వయం అనుభూతితో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల మధ్య ఉద్యోగులు వారధిలా ఉంటారని చెప్పారు. చట్ట పరిపాలన సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చెప్పారు. పరస్పర సహకారంతో, సమూహంగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.అలాగే, అందరికీ అర్థమయ్యే భాషలో మాట్లాడితే విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చని, వీలైనంత వరకు తెలుగులోనే భావ వ్యక్తీకరణ చేయాలని సూచించారు. టిటిడిలో మొదటిసారి జాతీయ పౌర దినోత్సవాన్ని ఉద్యోగుల మధ్య నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, క్షేత్ర స్థాయి అనుభవాలను వినియోగించుకుంటూ వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. టిటిడిలో అభిప్రాయాల సేకరణ విధానం ద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. నిరంతరం శిక్షణ అవసరమని, మంచి ఫలితాల కోసం జ్ఞానం తో పాటు అనుభవం కూడా అవసరమని అన్నారు. ఉద్యోగులు ఎప్పటికప్పుడు తమను తాము మెరుగుపరుచుకుంటూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ టి.వి. సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధిపతులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణా కేంద్రానికి స్వర్ణవ్యాపారి పట్టాభి ఆర్థిక సాయం

## దివ్యాంగులకు ఉపాధి -- వారి భావిజీవితానికి పురోగతి

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత నాగభూషణం



**తిరుపతి, ఏప్రిల్ 21, మనం న్యూస్:** సమాజంలో అవయవాలులేని దివ్యాంగులకు ప్రభుత్వం విద్య, వైద్యం, సామాజిక భద్రతా పెన్షన్లు తదితర సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నప్పటికీ, చదువుకున్న నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి కల్పించడమే పెద్ద సవాలుగా మారిందని, కనుక స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, దాతలు ముందుకు వచ్చి దివ్యాంగులకు చేతివృత్తుల శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి, వారు స్వతంత్రంగా జీవించేందుకు తమవంతు సహాయసహకారాలు అందించాలని అనంతపురానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగభూషణం పేర్కొన్నారు స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు చిలుకూరు పట్టాభి కుమార్తె హారిక జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగభూషణం తదితరులు దివ్యాంగులతో కలిసి హారికకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకుమార్తె జన్మదిన సందర్భంగా, ప్రముఖస్వర్ణవ్యాపారి పట్టాభి, దివ్యాంగుల చేతివృత్తుల శిక్షణా కేంద్రానికి ఐదువేల రూపాయలు వితరణగా అందించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పట్టాభి రామయ్య, రిటైర్డ్ టీచర్ నాగభూషణం, టైలరింగ్ టీచర్ మల్లీశ్వరి, కుట్టు శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజం ఇది పూతలపట్టుబజారు వీధి రోడ్డు



**పూతలపట్టు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** ఇది నిజం పూతలపట్టు బజారు వీధి మెకానికల్ షెడ్ కాదు ఇది నిజం ప్రతినిత్యం పూతలపట్టు బజారు వీధిలో ఈలాంటి తంతు జరుగుతోంది దేనికి తోడు ఇరుకు రోడ్డు విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉండడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది పూతలపట్టులో ప్రతి మంగళవారం వారపు సంత జరుగుతోంది సొంత లో కూరగాయల కోణం కోసం ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా చుట్టుపక్కల మండలం నుంచి వ్యాపారస్తులు వేలాద సంఖ్యలో వస్తూ వ్యాపారాలు చేసుకుంటూ తిరిగి ఇంటికి వెళుతూ ఉంటారు నిత్యం రద్దీ ఉండడంతో ఈ రహదారి వెంబడి వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉంది ఎదురెదురు వాహనాలు ఇరుక్కుపోవడంతో మనుషుల దాటడానికి సుమారు గంట సమయం అయినా పడుతూ ఉండడంతో ప్రజల చాలా ఇబ్బందులు పాలవుతున్నారు. ఇదివరకే అతుకు రోడ్లును నూతనంగా రోడ్లు ఏర్పాటు చేస్తామనిజిల్లా స్థాయిఅధికారులు డివిజనల్ స్థాయి అధికారులు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు రోడ్లను పరిశీలించడం జరిగింది. పూతలపట్టు నుండి గొడుగు చింతవరకు నూతనంగా రోడ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఆయన ఎంతవరకు రోడ్లు వేయకుండా ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు వేపిస్తామని అధికారులు నాయకులు తెలియపరిచినప్పటికీ ఎంతవరకు ఆ రోడ్డు వైపు కన్నెత్తి కూడా చూసిన దాఖలు కూడా లేవు పూతలపట్టు నుండి పెనుమూరు మండలమునకు లింకు రోడ్డు ఉండడంతో ప్రతినిత్యం కోళ్ల ఫారాలకు ఫీడ్ కంకర రాళ్లు తీసుకుని వచ్చే లారీలో స్కూల్ వ్యాన్ లో ప్రతినిత్యం వెలుతూ వస్తూ ఉంటాయి దాంతో పూతలపట్టు బజారు వీధి గుంతల మాయమైంది నడవడానికి వీలులేదని విధంగా రోడ్డు గుంతలు ఏర్పడడంతో వాహనదారులు కాళ్ళు చేతులు ఎంచుకుంటారేమో అని వాహనదారులు భయపడుతున్నారు ఇప్పటికైనా రోడ్డు మరమ్మత్తులు చేపట్టే రోడ్డు మధ్యలో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని పలువురు పూతలపట్టు ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థిని వేదశ్రీని అభినందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు, ఏప్రిల్ 21,మనం న్యూస్** :ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో జిల్లా స్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని వేదశ్రీ ని జిల్లా కలెక్టర్ అభినందించారు. చిత్తూరు నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జీటీ వేదశ్రీ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి సత్తా సాటింది. ఈ క్రమంలో ప్రతిభ చాటిన విద్యార్థినిని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర సైతం అభినందించారు. ఆ సందర్భంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ వేదశ్రీ ప్రతిభ ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. వేదశ్రీ ఉన్నత చదువుల్లో మరింతగా రాణించి జిల్లాతో పాటు, ఆంధ్ర రాష్ట్రానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని వారు ఆకాంక్షించారు. కాగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి, చిత్తూరు నగర సీనియర్ జర్నలిస్టు తులసీరామ్ పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ కు అల్పాహారం భోజనం వితరణ కావించిన గణపతి



**పీలేరు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** పీలేరులో పేదవాడి ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం వడ్డిస్తున్న తరుణంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం సభ్యుడు నరసింహులుశెట్టి (గణపతి) పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్లో ఉచితంగా ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం వితరణ కావించి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రంధి నరసింహులుశెట్టి మనం న్యూస్ తో మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా పేదవారి ఆకలి తీర్చాలని సంకల్పంతో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనంకు సహకారం అందించడం జరిగిందని. పేదవారికి కడుపునిండా భోజనం కుటుంబ సభ్యులు మిత్రులు సహచరులతో స్వయంగా వడ్డించడం తృప్తిగా ఉందని ఈ ఆలోచన కల్పించిన భగవంతునికి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మనస్ఫూర్తిగా నమస్కరించుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, బలుసా వేణుగోపాల్ తులసి కృష్ణ,మాన్విత, కీర్తి వాసవి రవి, విశ్రాంత ఉపాధ్యాయులు రాచపల్లి శ్రీనివాసులు, నాగరాజా బాలసుబ్రమణ్యం, ఆటో నాయకులు బోధిస్వావల్లి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# మన సంకల్పం -విద్యా ప్రగతి కార్యక్రమం విజయ వంతం చేయాలి

## -ఎం ఇ ఓ బాబ్జి

**పాకాల,ఏప్రిల్ 21 ,మనం న్యూస్ :** :తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లోలిమన సంకల్పంబివిద్యా ప్రగతిలి ప్రభుత్వ బడికి చలో...చలో...కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక యమ్.ఆర్.సి.కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చేరుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఉపాధ్యాయులు తమ పాఠశాలల ఆవాస ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు గురించి తెలియచేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు వచ్చేటట్లు చూడాలని కోరారు. ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ కింద 3 జతల యూనిఫామ్, టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్,షూ, స్కూల్



బ్యాగ్ ,నిఘంటువు మొదలైనవి ఇస్తున్నదని ప్రజలకు తెలియచేయలన్నారు. ప్రతి విద్యార్థికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం కింద వారానికి 5 రోజులు కోడి గుడ్లు, సోమవారం ,బుధవారం, శుక్రవారాలలో వేరుశెనగ చిక్కిలు,మంగళవారం, గురువారం, శనివారం రాగి జావ అందిస్తున్నదని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం భవిత స్కూల్స్ ఉన్నాయని తెలిపారు.ఇంకనూ ఉన్నత పాఠశాలలో ఇంటరాక్టివ్ ప్యానల్ ధ్యారా బోధన కోనసాగుతుందని పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ సమాజానికి తెలియచేసి ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలు పెంచాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమతమ్మ, సుమలత, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సి.ఆర్.పి.లు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్ అభినందించిన సినీ నటుడు శివాజీ

**తిరుపతి ఏప్రిల్ 21మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన,యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ను సినీ నటుడు శివాజీ ఘనంగా సన్మానించి,అభినందించారు. మంగళవారం సాయంత్రం సినీ నటుడు శివాజీ తిరుపతిలోని నరసింహ యాదవ్ ఇంటికి వచ్చి రాష్ట్ర ఉపాధ్యక్షుగా నియమితులైనందుకుగాను ఘనంగా సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ తిరుపతిలో తెలుగుదేశం పార్టీ అంటేనే ముందుగా గుర్తుకొచ్చేది పార్టీకి గానీ అధినేతలకు గానీ నరసింహయాదవే అని కొనియాడారు.తిరుపతికి సొంత పనులపై వచ్చిన శివాజీ రేణిగుంట విమానాశ్రయం నుండి నేరుగా అన్నపూర్ణమ్మ గుడి వద్ద ఉన్న నరసింహ యాదవ్ స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులందరి యోగక్షేమాలు తెలుసుకొని అనంతరం నరసింహ యాదవ్ ఘనంగా సన్మానించి అభినందించారు.కష్టపడే వారికి పార్టీలో పదవులు వస్తాయని అన్నారు.పార్టీ ఆవిర్భావం నుంచి నరసింహ యాదవ్ తెలుగుదేశం పార్టీ కోసం వెనలేని కృషి చేశారని ఆయన అన్నాడు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ లకు అత్యంత నమ్మకస్తుడిగా,పార్టీయే పరమాధిగా పనిచేసే నరసింహ యాదవ్ పార్టీ నమ్మకాన్ని ఉమ్మి చేయడని ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని శివాజీ ఆశాభావం వ్యక్తం చేశారు. "కార్యకర్తే అధినేత" అనే నారా లోకేష్ మాటలు సరిగ్గా నరసింహ యాదవ్ కి వర్తిస్తుందని శివాజీ అన్నారు, నరసింహ యాదవ్ కుటుంబ సభ్యులు కూడా తెలుగుదేశం పార్టీ కోసం విశేష కృషి చేస్తున్నారని అన్నారు.ఈ



కార్యక్రమంలో నరసింహా యాదవ్ సోదరులు రాజా యాదవ్, రాము యాదవ్, కృష్ణ యాదవ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే ఉత్తమంగా ఫలితాలు సాధించవచ్చు

## డాక్టర్ ఎం నిరంజన్ బాబు.

## వైభవంగా వీడ్కోలు సమావేశం

**రామచంద్రాపురం, ఏప్రిల్ 21, మనం న్యూస్:** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే ఫలితాలు ఎంతో ఉత్తమంగా వస్తాయని ప్రకృతి వనం వ్యవస్థాపకులు ఎంసివీ ప్రసాద్ అన్నారు.స్థానిక వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఆఖరి సంవత్సరం బి ఫార్మసీ విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎం సి వి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించడానికి అవసరమయ్యే ప్రశాంత వాతావరణం సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఉట్టి పడుతూ ఉందన్నారు. అధ్యాపకుల విలువైన బోధనలతో ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. మాజీ ఏసీబీ సర్కిల్ ఇన్స్పెక్టర్ యం



జయచంద్ర రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు నైతిక విలువలను పెంపొందించుకొని స్వార్థరహిత సమాజ సేవకు పాటుపడాలన్నారు. మనం నేర్చుకున్న విద్య మనకు జీవనోపాధిని కల్పించడమే కాక మరి కొంతమందికి దోహదపడే విధంగా ఉండాలని చెప్పారు. ఫార్మసీ విద్యకు ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని దానికి తగిన విధంగా విద్యార్థులు పనిచేయాల్సిన అవసరం



ఉందన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఏ విధమైన విద్యా బోధన క్రమశిక్షణ నైతిక విలువలు విద్యార్థులకు అందిస్తున్నారు వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం



**తిరుమల, ఏప్రిల్ 21,మనం న్యూస్:** తిరుపతికి చెందిన వి.ఎన్.మొబైల్స్ సంస్థ మంగళవారం టీటీడీకి రూ.95 వేలు విలువైన ఫ్రాన్క్లిన్ ఈవీ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ అప్పల నాయుడు, శ్రీ వెంకట రమణలు శ్రీవారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి సూపరింటెండెంట్ శ్రీనివాసులుకు వాహనం తాళాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

# రామసముద్రం వేలం పాటలో గ్రామపంచాయతీకి 6 లక్షల ఆదాయం



**రామసముద్రం, ఏప్రిల్21 మనం న్యూస్** : రామసముద్రం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో దినసరి మార్కెట్, వారపు సంత, బస్టాండ్ గేటుకు సంబంధించిన వేలంను మంగళవారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవో కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంలో ముగ్గురు పాల్గొని పోటీ పడ్డారు. చివరకు రామసముద్రానికి చెందిన జి. రామ్మూర్తి వారపు సంతను రూ.2.55 లక్షలకు, దినసరి మార్కెట్ను రూ.1.57 లక్షలకు దక్కించుకున్నారు. అలాగే బస్టాండ్ గేటును రూ.2.09 లక్షలకు జి. కలందర్ హెచ్చు పాటదారుగా దక్కించుకున్నారు. మొత్తం రూ.6 లక్షలకు పైగా ఆదాయం పంచాయతీకి లభించింది

# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో ఆదిశంకరాచార్యుల జయంతి నిర్వహణ



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 21, మనం న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ ఆదిశంకరాచార్యుల వారి జయంతి ఉత్సవం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రధాన ఆలయంలోని కళారాధన వేదిక వద్ద మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రత్యేక పూజలు, హారతులు, ధూప దీప నైవేద్యాలు ఘనంగా నిర్వహించబడినవి.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.కే. వెంకటేశులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి (ఏఈఓ) విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, వేద పండితులు, పురోహితులు అర్ధగిరి ప్రసాద్, ఈఓ సీసీ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆదిశంకరాచార్యుల వారికి విశేష పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 21,మనం న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,వారి సోదరుడు, కుటుంబ సభ్యులు మరియు అనుచరులు విచ్చేసియున్నారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు,మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సాధన మున్నా, రాయల్ బుల్లెట్ జైశ్యాం రాయల్ వారిని సాదరంగా దక్షిణ గోపురం వద్ద ఆహ్వానం పలికారు.వారికి తదుపరి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గ్రామాలలో ధైర్య స్పర్శ వాహనం తో ప్రజల్లో అవగాహన కార్యక్రమం




**శాంతిపురం మండలం ఏప్రిల్ 21 మనం న్యూస్** : "సురక్ష చిత్తూరు మీ భద్రత మా బాధ్యత" కార్యక్రమంలో భాగంగా రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో మంగళవారం ధైర్య స్పర్శ వాహనం తో ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు వివరించి అవగాహన కల్పించబడింది. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజల సహకారం అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించబడింది.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం పాల్గొని ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించడంలో భాగస్వామ్యం అయ్యారు.ఈ అవగాహన కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు సబ్ ఇన్స్పెక్టర్ ఐ. నరేష్ మరియు పోలీస్ సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**గుడిపాల ఏప్రిల్ 21 మనం న్యూస్ :** చిత్తూరు : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుడిపాల మండలం బొమ్మసముద్రం జూనియర్ కళాశాల విద్యార్థులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిస్తూ ఉత్తీర్ణత సాధించడంపై ఎమ్మెల్యే వారిని అభినందించారు. కార్పొరేట్ కు దీటుగా మొదటి ఏడాది 94 శాతం, 2వ ఏడాది విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల విద్యార్థులను, అధ్యాపకులను అభినందించి శాలువాతో సత్కరించారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాబ్ జాన్, అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వినాయకస్వామి ఆలయం కళ్యాణ వేదిక నందు ఆదిశంకరాచార్యులు జయంతి



**పూతలపట్టు కానిపాకం ఏప్రిల్ 21 మనం న్యూస్** : శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కళ్యాణ వేదిక నందు మంగళవారం ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకరాచార్యుల వారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదిశంకరాచార్యుల గురించి ఉపన్యాసాలు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ వాసు, ఇన్చార్జి చిట్టిబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో మంగళ్ విద్యాలయం విద్యార్థుల హవా










**పూతలపట్టు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** జేఈఈ మెయిన్స్ లో మంగళ్ విద్యాలయ హవా థర్డ్ పర్సంటేజ్ తో జాతీయ స్థాయిలో అవకాశాలు సాగించారని కళాశాల ప్రిన్సిపాల్ మంగళవారం తెలిపారు సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మంగళ్ విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటుకున్నారు. ఇంజినీరింగ్ ప్రవేశాలకు కీలకమైన ఈ పరీక్షలో ఉన్నత పర్సెంటైల్స్ సాధించి, సంస్థ ప్రతిష్టను మరింత పెంచారు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో హాజరైన విద్యార్థుల్లో పలువురు విశిష్ట ఫలితాలు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ముఖ్యంగా:సి. సతీష్ 97.858 పర్సెంటైల్, ఇ. ఉదయశ్రీ 97.446 పర్సెంటైల్, జి. వెంకి 96.835 పర్సెంటైల్, కే. సంజన 91.306 పర్సెంటైల్, ఎన్. పూజిత 91.020 పర్సెంటైల్, బి. మౌనిష్ 91.119 పర్సెంటైల్, వి. శశాంక్ 90.638 పర్సెంటైల్, ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన శిక్షణ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థ మార్గదర్శకత ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమర రాజా సంస్థల అదినేత , గల్లా రామచంద్ర నాయుడు గారు మాట్లాడుతూ మంగళ్ విద్యాలయం విద్యార్థులు ప్రతి ఏడాది ××లు, చీ×ల్లో ప్రవేశాలు సాధిస్తూ విజయపథంలో ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు అభినందనలు తెలియజేశారు.

# తలకోన ను... చిరకాల స్వప్నంగా నా ప్రజలకు అందిస్తా...!

## ఎమ్మెల్యే పులివర్తి నాని

- తలకోన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటూ ఆదేశాలు

- మల్లాలమ్మ అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన వైనం



**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** చారిత్రాత్మక కట్టడాలతో ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టి చరిత్రలో నిలిచిపోయే చిరకాల స్వప్నంగా తలకోన పుణ్యక్షేత్రాన్ని నా ప్రజలకు తీపి గుర్తుగా అందిస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని తలకోన ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఒకవైపు భక్తి సామరస్యాలకు కొలువైన శ్రీ సిద్ధేశ్వర స్వామి సన్నిధి మరో వైపు పర్యాటకాన్ని ఆకర్షంచే తలకోన పుణ్యక్షేత్రం దేశ వ్యాప్తంగా ఎంతగానో ప్రాచుర్యం పొందిందన్నారు. ఇలాంటి ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు.తలకోన అభివృద్ధి చరిత్రకు చిరకాల స్వప్నంగా మారాలన్నారు. బయోడైవర్సిటీలు వంటి సాంకేతిక పరిజ్ఞానంతో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం మంగళవారం ఎర్రావారిపాలెం నెరబైలు పంచాయతీ పులిబోను పల్లి మల్లాలమ్మ కు జరిగిన ఉత్సవాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని అమ్మవార్లకు సారే ను సమర్పించారు.ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామ ప్రజలు పూర్ణకుంభ స్వాగతాలతో ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా యంత్రాంగం బస్సు యాత్ర

**జిల్లాలో 48 బ్లాక్ స్పాట్ల ను గుర్తించి 60 రోజుల్లో సవరణ చర్యలు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జీరో డెత్ పాలసీ లక్ష్యంగా వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో అన్ని బ్లాక్ స్పాట్లను 100 శాతం సరిదిద్దే చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**వాహనదారులు స్వయంగా క్రమశిక్షణతో ఉండి, ఓవర్ స్పీడ్ చేయకుండా, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి.**

**జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**



**తిరుపతి, మనం ఏప్రిల్ 21** : జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తిరుపతి జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమంగా ప్రత్యేక బస్సు యాత్రను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం శిల్పారామం నందు రోడ్డు భద్రత - బస్సుయాత్ర పై జిల్లా ఎస్పీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, నేషనల్ హైవే సంబంధిత కలిసి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు ముందున్నాయని చెప్పారు. తిరుపతి జిల్లాలో సగటున ప్రతి సంవత్సరం 550 నుంచి 560 మంది వరకు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ, తిరుమల దర్శనానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రాక, లాంగ్ డిస్టెన్స్ ప్రయాణాలు, ఓవర్ స్పీడింగ్, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్, హెల్మెట్ వినియోగం లోపం, సిగ్నల్ జంపింగ్, లేన్ క్రాసింగ్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని అన్నారు. గత సంవత్సరంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాణాంతక లేదా తీవ్ర ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, జిల్లా వ్యాప్తంగా మొత్తం 48 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, ఈ ప్రాంతాలను పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, ఆర్ & బి, పంచాయతీరాజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి రెండు బస్సుల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బ్లాక్ స్పాట్ వద్ద ప్రమాదాలకు దారితీసే స్ట్రక్చరల్ లోపాలు, రహదారి సమస్యలు, స్థానిక పరిస్థితులు విశ్లేషించి, స్థానిక ప్రజలు, వ్యాపారులు, నివాసితుల అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నామని తెలిపారు. తాత్కాలిక మరియు శాశ్వత చర్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన అమలు చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జీరో డెత్ పాలసీ లక్ష్యంగా వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో అన్ని బ్లాక్ స్పాట్లను 100 శాతం సరిదిద్దే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు, ట్రాఫిక్ సిగ్నలింగ్ వంటి భద్రతా చర్యలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. లాంగ్ డిస్టెన్స్ ప్రయాణికుల కోసం జాతీయ రహదారుల వెంట తగిన రెస్ట్ ఏరియాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్ నియంత్రణకు ఆల్కహాల్ మీటర్లు, స్పీడ్ గన్స్ వినియోగాన్ని పెంచుతున్నామని చెప్పారు.రాత్రి వేళల్లో అనధికారిక ప్రదేశాల్లో భారీ వాహనాలను నిలిపివేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో, ట్రక్కులను నిర్దేశిత ట్రక్ బే లైన్లలో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ బస్సు యాత్ర అనంతరం 60 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా జిల్లా యంత్రాంగం, ఎస్పీ మరియు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో రహదారి భద్రతను బలోపేతం చేయడానికి సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఒకవైపు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, మరోవైపు చట్టాలను కఠినంగా అమలు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్రలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొంటూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి ప్రాంతంలో తక్షణం తీసుకోవాల్సిన తాత్కాలిక చర్యలు, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన శాశ్వత పరిష్కారాలను గుర్తిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన 50 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తాత్కాలిక పరిష్కారాలను వెంటనే అమలు చేసి, శాశ్వత పరిష్కారాల కోసం జాతీయ రహదారి సంస్థలతో చర్చలు జరిపి అండర్‌పాసులు, బ్లింకర్లు వంటి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో కేవలం పోలీస్ శాఖ చట్ట అమలు మాత్రమే సరిపోదని, ప్రజల్లో అవగాహన పెంపొందించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. వాహనదారులు స్వయంగా క్రమశిక్షణతో ఉండి, ఓవర్ స్పీడ్ చేయకుండా, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అదేవిధంగా రహదారి ఇంజనీరింగ్ పరంగా సరైన సూచికలు, వేగ నియంత్రణ పరికరాలు, దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు.తిరుపతి జిల్లాకు వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు అందరూ రహదారి భద్రతపై అప్రమత్తంగా ఉండి, అనవసర ప్రాణ నష్టాలను నివారించేందుకు అధికారులు, మీడియా, ప్రజలు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, పోలీస్ శాఖ, రవాణా శాఖ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవే వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢి లిమిటేషన్ గురించి దక్షిణాది రాష్ట్రాలకు నష్టం లేదు



**చిత్తూరు జిల్లా బిజెపి ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్**

**:ఎస్ఆర్ పురం ఏప్రిల్ 21 మనం న్యూస్ :** డి లిమిటేషన్ గురించి సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం జరుగుతుంది బిజెపి డి లిమిటేషన్ వల్ల ఎప్పుడు అధికారంలో ఉండడానికి ప్లాన్ చేస్తుందని, సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం జరుగుతుంది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 81, 82 ప్రకారం, జనాభా లెక్కల తర్వాత డి లిమిటేషన్ తప్పనిసరి, అంటే డిలిమిటేషన్ పక్రియ అనేది ఏదో బిజెపి తీసుకున్న రాజకీయ నిర్ణయం కాదు, దశాబ్దాలుగా సాగుతున్న రాజ్యాంగ ప్రక్రియ, దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి నష్టం రాదు, ఉన్నటువంటి లోకు సభ సీట్లను 543 నుంచి దాదాపుగా 850కి పెంచే సవరణ ప్రతిపాదించిది , ప్రతి రాష్ట్రానికి కూడా 50% సీట్లను పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది, 50% సీట్లను పెరగడం వల్ల దక్షిణాది రాష్ట్రాలు ఎటువంటి నష్టం జరగదు, డీ లిమిటేషన్ 50% ఫార్ములా ప్రకారం వెళితే నార్త్ లో సీట్లు పెరిగే అవకాశం ఉంది ,అందువల్ల ప్రతిపక్ష పార్టీలు ఒప్పుకోలేదు, లేదా డీ లిమిటేషన్ జనాభా ప్రాతిపదిక పైన ప్రకారం పోతే, సౌత్ ఇండియా కి నష్టం జరుగుతుంది, ఎందుకంటే నార్త్ ఇండియా కంటే సౌత్ ఇండియాలో జనాభా తక్కువ, సౌత్ ఇండియా మొత్తం ఐదు రాష్ట్రాలు ఉన్నాయి..మొత్తం జనాభా 25 కోట్లు అయితే, నార్త్ ఇండియాలో ఒక ఉత్తరప్రదేశ్ లోని 27 కోట్లు జనాభా ఉంది, అంటే సౌత్ ఇండియా ఒక ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంతో సమానం, అంటే ఇప్పుడు సౌత్ ఇండియాలో జనాభా పెరగడం సాధ్యం కాదు కాబట్టి 50% ఫార్ములాకి ప్రకారం అయితే సౌత్ ఇండియాలో లోక్సభ సీట్లు195 ఎంపీ స్థానాలు వస్తాయి, అదే జనాభా ప్రాతిపదికన చేస్తే 160-165 స్థానాలు వస్తాయని అంచనా, ఈ బిల్లును వ్యతిరేకించడం వల్ల దాదాపుగా 40 సీట్లు కోల్పోవడం జరుగుతుంది దీనివల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టమే అని చిత్తూరు జిల్లా బిజెపి ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్ వివరించారు.

## మాజీ మంత్రిని కలిసిన వైఎస్ఆర్సిపి కన్వీనర్: కె.వి చలపతి రాజు



**అచ్చుటూరు ఏప్రిల్ 21 మనం న్యూస్** :మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మంగళవారం తిరుపతిలోని ఆయన స్వగృహంలో సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి నూక తోటి రాజేష్ తో కలిసి, పిచ్చాటూరు మండల కన్వీనర్ చలపతి రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త విజయమే లక్ష్యంగా పనిచేయాలని వైఎస్సార్ పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు అన్నారు.

## జేఈఈ ఫలితాల్లో బి.వి.కె కాలేజీ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**- ఈ పలితాలు అకాడమీకి మరింత ప్రతిష్ట**

**- కళాశాల చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి హర్షం**



1. SASIDHAR N 2. JASHWANTH REDDY A 3. BASHITHA YADAV T 4. HASWITA KILARU

**తిరుపతి విద్య ఏప్రిల్ 21 మనం న్యూస్ :** తిరుపతిలోని తిరుపతి అమరావతి ఐఐటి జేఈఈ అకాడమీ (బి.వి.కె (గ్రూప్) జేఈఈ మెయిన్స్2026 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరచి సంచలన విజయాన్ని నమోదు చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ ) సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ శాతం మార్కులు సాధించి ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా యన్. శశిధర్ 99.95 శాతం, ఎ. జశ్వంత్ రెడ్డి 99.71 శాతం, కె. పాశ్విత 99.58 శాతం, టి. బషితా యాదవ్ 99.47 శాతం, యస్. అశీల్ అహమ్మద్ 99.42 శాతం, యం. జీవన్ జశ్వంత్ 99.31 శాతం, డి. రోహిణి మురారి 99.04 శాతం సాధించి ప్రత్యేకంగా నిలిచారు.అంతేకాకుండా జాతీయస్థాయిలో 98 శాతం పైగా 20 మంది, 95 శాతం పైగా 38 మంది విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించగా, 100 మందికి పైగా విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ సాధించడం విశేషం.ఈ విజయాలపై కళాశాల చైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, ఇంత ఉన్నత ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. అలాగే ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది , తల్లిదండ్రులకు వైస్ చైర్మన్ బి. పార్థవ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఫలితాలు తిరుపతి అమరావతి ఐఐటి జేఈఈ అకాడమీకి మరింత ప్రతిష్టను తీసుకువచ్చాయి అని తెలిపారు.ద

## పూర్ణేశ్ కి కరస్పాండెంట్ అభినందనలు.




**బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 21,మనం న్యూస్.** వరదయపాలెం లోని నైస్ ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి విద్యార్థి బోజారెడ్డి పూర్ణేశ్ ని కరస్పాండెంట్ మోహన్ అభినందించారు.బి. ఎన్. కండ్రిగ మండలం కారణి కి చెందిన బోజారెడ్డి రవి, రామాంజలి చిన్న కుమారుడు పూర్ణష్ చదువులోనే కాకుండా అట పాటల్లో మంచి ప్రతిభను చూపుతూ ప్రశంసలు అందుకుంటూ ఉంటాడు.మంగళవారం స్కూల్ లో 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పూర్ణేష్ కి మెరిట్ సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం. వ్యవసాయ అధికారి మోహన్ కుమార్



**చౌడేపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రైతులు స్థిరమైన, లాభదాయ కమైన వ్యవ సాయాన్ని సాధించవచ్చని వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు బుధవారం కాగ తి రైతు సేవా కేంద్రంలో ఎఫ్ఎంటీ, ఐసిఆర్పీలు, టీ -ఐ సి ఆర్ పి లకు మరియు చౌడేపల్లి మండలంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందికి సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ముఖ్యమైన పద్ధతులైన ప్రీ మ్యాన్సన్ డ్రై సోయింగ్ (పిఎండిఎస్), 365 రోజుల గ్రీన్ కవర్, డ్రౌట్ ప్రూఫింగ్ మోడల్ ( డి ఆర్ పి ఎం) హాఫ్ మూన్ మోడల్ పై సవివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పిఎండిఎస్ పద్ధతి ద్వారా పంటలు ముందుగానే స్థిరపడటంతో దిగుబడులు మెరుగుపడతాయని, 365 రోజుల గ్రీన్ కవర్ ద్వారా భూసారం పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు మరియు డ్రౌట్ ప్రూపింగ్ మోడల్ వర్షాభావ పరిస్థితుల్లో నేలలో తేమను ఎక్కువ కాలం నిలువ ఉంచి పంటలను ఎండ నుండి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తక్కువ నీటితో కూడా పంటల సాగు సాధ్యమవుతుందని, భూసారం కాపాడడంతో పాటు పంటలు దిగుబడిని స్థిరంగా ఉంచడంలో ఈ పద్ధతి ఉపయోగకరమై చెప్పారు అలాగే హాఫ్ మూన్ మోడల్ ద్వారా వర్షపు నీటిని సమర్థవంతంగా సేకరించి నేలలోకి చొరబాటును పెంచడం ద్వారా మొక్కల వేర్లకు తగిన తేమ అందించి తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో పంటల పెరుగుదలను మెరుగుపరచవచ్చని వివరించారు.

## జనసేన నేత కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని అన్నదానం.



**చౌడేపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్** : జనసేన నేత కోలా సోమశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం సంపూర్ణంగా కుదుటపడాలని ఆకాంక్షిస్తూ పుంగనూరు నియోజకవర్గ జనసేన నాయకులు కోలా సోమశేఖర్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటకలోని బెంగళూరులో ఉన్న విభిన్న ప్రతిభావంతుల ఆశ్రమంలో తన కుటుంబ సమేతంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించిన కోలా సోమశేఖర్ మాట్లాడుతూ "నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమన్నారు ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, ప్రజాసేవలో నిమగ్నం కావాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టాం అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న శాఖలు అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఆయన కొనియాడారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, వినూత్న పాలనతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారని సోమశేఖర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోలా సోమశేఖర్ దంపతులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ



**శాంతిపురం మండలం ఏప్రిల్ 21 మనం న్యూస్ :** కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక తనిఖీ బృందం మంగళవారం దండికుప్పం మరియు బందర్లపల్లి గ్రామాలలో ఉన్న సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. దండికుప్పం ఎస్ డబ్ల్యు బాలుర వసతి గృహంలో ఆకస్మిక తనిఖీ సందర్భంగా, 23వ తేదీకి ముందే హాస్టల్ మూసివేయబడినట్లు మరియు విద్యార్థులు ఎవరూ లేకపోవడం గమనించారు. దీనిపై హాస్టల్ వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయబడింది.అలాగే, రామకుప్పం మండలం బందర్లపల్లి గ్రామంలోని ఎస్ డబ్ల్యు బాలుర వసతి గృహంలో నిర్వహణలో నిర్లక్ష్యం కనిపించడంతో, సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే. దామోదర్ షోకాజ్ నోటీసు జారీ చేయబడింది.వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని అస్సలు సహించబోమని, విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి రాజీ ఉండదని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ తెలిపారు.

## చక్రస్నానం తో ముగిసిన బ్రహ్మోత్సవాలు





**సోమల ఏప్రిల్ 21 మనం న్యూస్** : సోమల శ్రీ ప్రసన్న పార్వతీదేవి సమేత స్వయంబేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నిర్వహించిన వసంతోత్సవం చక్ర స్నానం తో పూర్తి చేశారు. ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించి హోమాలు నిర్వహించారు. తదుపరి శ్రీ ప్రసన్న పార్వతి దేవి సమేత స్వామిని ఆలయం ముందు ఏర్పాటు చేసిన పందిరిలో ఉంచి ఉట్లోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు కుంకుమతో కలిసిన వసంతోత్సవాలను భక్తులపై చల్లారు. అనంతరం త్రిశూలం ఊరేగించి తూర్పు మొగసాల వద్ద చక్రస్నానం నిర్వహించారు. ధ్వజా అవరోహణం చేసి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు ప్రకటించారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తలు సోమశేఖర్ రాయల్ నరేంద్ర రాయల్ సుబ్రహ్మణ్యం రాయల్ శివరామయ్య రాయల్ తో పాటు లింగయ్య సుధా శివయ్య పి ఎస్ నాగరాజు జగన్మోహన్ మల్లికార్జునరెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు శివశంకర్ తెలుగు యువత అధ్యక్షుడు మహేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు




**శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 21,మనం న్యూస్:** శ్రీకాళహస్తి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని శాంతి దుర్గ ఆదేశాలతో శ్రీకాళహస్తి రూరల్ మండలం బివి పురం అంగనవాడి కేంద్రంలో ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు నిర్వహి ంచారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి రూరల్ మండలం కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ పక్వాడ వారోత్సవాలు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రతిరోజు పౌష్టికాహారం ఆకుకూరలు కాయగూరలు పండ్లు ప్రభుత్వం అందించే ఖర్జూరం పాలు గుడ్లు అటుకులు తప్పక తీసుకోవాలని రక్తహీనత మారిన పడకుండా గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని తెలిపారు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన సమీకృత ఆహారం ఎలా తీసుకోవాలి గర్భిణీ స్త్రీలు బాలింతలు పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రగతి కో కన్వీనర్ రామచంద్ర అంగనవాడి సిబ్బంది మౌనిక ఈశ్వరి విమల శాంతి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు షకీరా గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చి మిస్సైన గుంటూరు యువతి




**తిరుమల, ఏప్రిల్ 21,మనం న్యూస్** :తిరుమల స్వామివారి దర్శనం కోసం కుటుంబంతో కలిసి వచ్చిన గుంటూరు జిల్లా సంగడిగుంటకు చెందిన ఉప్పు లక్ష్మి తిరుపతమ్మ సోమవారం రాత్రి అదృశ్యమయ్యారు.దర్శనం ముగించుకుని గదికి చేరుకున్న తర్వాత, మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ఆమె బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.పెద్దలు నిశ్చయించిన వివాహం ఇష్టం లేకనే ఆమె స్వచ్ఛందంగా వెళ్లిపోయి ఉండవచ్చని ప్రాథమిక విచారణలో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. తిరుమలలోని ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ సాయంతో ఆమె ఆచూకీ కోసం గాలిస్తున్నారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మరియు ప్రధాన మార్గాల్లో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఎవరికైనా ఆమె కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అధికారులు కోరారు.

## నారాయణ జె.ఈ.ఈ మెయిన్స్ - 2026 టాపర్స్‌కు అభినందనలు.

**- మహిత్ 100 పర్సెంటైల్ స్కోర్ సాధించి ఓపెన్ కేటగిరీలో 21వ ర్యాంక్**

**- నారాయణ ఐఐటీ అకాడమీ డీజీఎం కొండలరావు .**



**తిరుపతి విద్య ఏప్రిల్ 21 మనం న్యూస్ :** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన జె.ఈ.ఈ మెయిన్స్ -- 2026 ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థలు మరో సారి ప్రతిభ చాటుకున్నాయి. ఈ సందర్భంగా డీజీఎం కొండల రావు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంగళవారం స్థానిక ఎం.ఆర్. పల్లి నారాయణ ఐఐటీ అకాడమీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ విద్యార్థి మహిత్ 100 పర్సెంటైల్ స్కోర్ సాధించి ఓపెన్ కేటగిరీలో 21వ ర్యాంక్ పొందినట్లు తెలిపారు. అలాగే హర్షిత్ (64వ ర్యాంక్), అన్వి (117వ ర్యాంక్), ప్రణీత్ (710వ ర్యాంక్) వంటి విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇక ఓపెన్ కేటగిరీలో వందలోపు 16 ర్యాంకులు సాధించడం విశేషమని, అదనంగా 500 మందికి పైగా విద్యార్థులు జె ఈ ఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు అధ్యాపకులను కోర్ డీన్ ఎ. శ్రీనివాసరావు, డీన్లు వేణుగోపాల్ రావు, చక్రవర్తి, సురేష్, ఏజీఎం గోపీచంద్ మరియు ప్రిన్సిపాల్ సుధాకర్ అభినందించారు.

మనం

Follow : @Manamnew

బుధవారం 22 ఏప్రిల్ 2026

# అడవి కాలవలో గుర్తు తెలియని మృతదేహం

## మేకల మేతకు వెళ్లిన వారికి కనిపించిన ఘటన



**పుత్తూరు,ఏప్రిల్, 21, మనం న్యూస్** :పుత్తూరు మండలం గంగమాంబపురం గ్రామానికి చెందిన సొరకాయలు రెడ్డి, మోహన్ అనే వ్యక్తులు, సోమవారం సాయంత్రం మేకలకు మేత కోసం మూలకోన ఫారెస్ట్ ప్రాంతంలోకి వెళ్లగా, అక్కడ కరువు పనుల నిమిత్తం తవ్విన కాలవలో సుమారు 5060 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది.ఈ విషయాన్ని వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలియజేయగా, వారు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, పుత్తూరు ఎస్సై బి. వెంకటలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడి వివరాలు తెలిసిన వారు పుత్తూరు,ఎస్సైను( 9440796728 )సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

# విలువైన ప్రాణాలకు హెల్మెట్ తో రక్షణ

## ఎస్ఐ మధు రామచంద్రుడు



**కురబలకోట, ఏప్రిల్ 21, మనం న్యూస్ :** ఒక చిన్న హెల్మెట్ కానీ అది ఎన్నో ప్రాణాలను కాపాడగల శక్తివంతమైన రక్షణ కవచం. రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ముదివేడు ఎస్ఐ మధు రామచంద్రుడు పిలుపునిచ్చారు. మంగళవారం అంగళ్లు బైపాస్ లో పోలీసులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేగంగా దూసుకెళ్తున్న వాహనాలను ఆపి, హెల్మెట్ ధరించడం ఎందుకు అవసరమో వాహనదారులకు ఎస్ఐ స్వయంగా వివరించారు. ప్రమాదం ఎప్పుడొస్తుందో ఎవరూ చెప్పలేరు. కానీ హెల్మెట్ ఉంటే తలకు గట్టి రక్షణ ఉంటుంది. ఒక్క హెల్మెట్ ఎంతో పెద్ద ప్రమాదాన్ని చిన్న గాయంతో ముగించగలదు అని ఆయన చెప్పారు. అనేక రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలే ప్రాణనష్టానికి ప్రధాన కారణమవుతున్నాయని ఆయన గుర్తుచేశారు. హెల్మెట్ ధరించకపోవడం చిన్న నిర్లక్ష్యంలా అనిపించినా, అది కుటుంబాలకు జీవితాంతం మిగిలే విషాదంగా మారే అవకాశం ఉందన్నారు. మన ప్రయాణం కేవలం మనదే కాదుడ మన కోసం ఎదురు చూసే కుటుంబం కూడా ఉంది. కాబట్టి హెల్మెట్ ధరించడం ఒక నియమం మాత్రమే కాదు, కుటుంబంపై ఉన్న బాధ్యత అని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రతి యువకుడు, ప్రతి ద్విచక్ర వాహనదారు హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకుంటేనే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని కోరారు. హెల్మెట్ పెట్టుకుంటేనే ప్రయాణం ప్రారంభం అనే సందేశంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# శివుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి.



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 21,మనం న్యూస్.** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంగళవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. వీరికి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనతో స్థానిక వైకాపా నాయకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.కార్యక్రమం లో మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సాధన మున్నా రాయల్, బుల్లెట్ జైశ్యాం రాయల్ పాల్గొన్నారు.

# విద్యార్థుల వీడ్కోలు సమావేశం







**బంగారుపాళ్యం-ఏప్రిల్ 21. మనం న్యూస్.** : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంశీ బంగారుపాళ్యం మండలం తంబుగానిపల్లె ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శామ్యూల్ జిల్లేడుపల్లె హెడ్మాస్టర్ బాబు,చీకూరుపల్లె హెడ్మాస్టర్ రఘుపతి నాయుడు మరియు స్కూల్ టీచర్లు శోభ,అనిత,నాగమణి,పద్మజ,తంబుగానిపల్లె, జిల్లేడుపల్లె,సి ఆర్ నగర్ పరిసర గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డా. హరి ప్రసాద్ కు జనసేనలైన దేవర, దూది, లోశెట్టి లు శుభాకాంక్షలు...!



**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 21 మనం న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు చంద్రగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ దేవర మనోహర్, చిన్నగొట్టిన మండల అధ్యక్షుడు దూది జస్వంత్, ఆ పార్టీ నాయకుడు లోశెట్టి రాజ శేఖర్ లు సంయుక్తంగా కలసి ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం భాకరాపేట స్థానిక విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు దూది జస్వంత్ మాట్లాడుతూ ప్రజా సేవే జీవిత పరమార్ధంగా భావిస్తూ వృత్తి రీత్యా అంకితభావంతో ప్రజలకు విశిష్ట సేవలు అందించే డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఒక విలక్షణమైన నాయకుడని అన్నారు. జనసేన పార్టీ ఆశయాల సాధన కోసం అహర్నిశలుగా శ్రమిస్తూ ఎంతోమందికి రాజకీయ స్ఫూర్తినిచ్చిన డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ తనకు ఆదర్శప్రాయం అన్నారు. భారతదేశంలో ఎంతో ప్రాచుర్యం పొందిన హస్తకళల ను అభివృద్ధి చేయడానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ప్రాతినిధ్యం వహించడం ఆయన నాయకత్వ లక్షణాలకు నిదర్శనం అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం జీవిస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రంథాలయసెస్ 37 కోట్లు బకాయిలు.



**పీలేరు ఏప్రిల్ 21 మనం న్యూస్.** ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి గ్రంథాలయాలకు 37 కోట్ల రూపాయలు సెక్స్ బకాయిలు ఉన్నాయని గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి మంగళవారం పీలేరు గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయంలో ఉన్న బుక్కులను పరిశీలించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి 37 కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని రాబర్ట్ ఎందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గత ప్రభుత్వంలో గ్రంథాలయాలకు రావలసిన సెస్ బకాయిలు నిలిచిపోయాయని ప్రస్తుతం ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో సెస్ వసూళ్లకు బీజం పోసిందని పేర్కొన్నారు. గ్రంథాలయ సందర్భంగా పుంగనూరు పలమనేరు మదనపల్లి పీలేరు గ్రంథాలయాలను సందర్శించడం జరిగిందని త్వరలోనే ఉమ్మడి కుటుంబంలో గ్రంథాలయాలకు పూర్వవైభవం తెచ్చి ఆధునికరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గ్రంథాలయాలకు డిజిటల్ లైబ్రరీగా ఆధునికరించినందుకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. బ్రాంచి గ్రంథాలయాలకు స్థానిక ఎమ్మెల్యేని ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు గ్రంథాలయ అధికారి అమర్నాథ్ పూతలపట్టు గ్రంథాలయ అధికారి రవీంద్రనాథ్ కలకడ గ్రంథాల అధికారి యాదమర్రి గ్రంథాల అధికారి టి రవీంద్రబాబు తిరుపతి పదమ శ్రేణి గ్రంథాలయ అధికారి శివప్రసాద్ బీడీసీ మంజుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి బడి... మన ప్రభుత్వ బడి...

## గిరిజన కాలనీలో విద్యపై అవగాహన కల్పించిన 'ప్రగతి' సంస్థ....



**రేణిగుంట మనం ఏప్రిల్ 21 :** రేణిగుంట మండలం చైతన్య పురంగిరిజన కాలనీలో పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ జయలక్ష్మిమాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్తు తీర్చబడుతుందని నాణ్యమైన విద్య పౌష్టికాహారం ఉచిత పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజనం పథకం తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందిస్తున్నారని ప్రతి బిడ్డను బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యతోనే అభివృద్ధి సాధిస్తామని బాల కార్మిక వ్యవస్థ బాల్య వివాహాలు నిర్మూలనకు విద్య తోడ్పడుతుందని పిలుపునిచ్చారు ఇంటింటా కరపత్రములు ప్లే కార్డ్స్ చేతపట్టి ప్రభుత్వ విద్య ఉచిత విద్య ప్రభుత్వ బడి అందరి బడి ఎక్కడికో ఎందుకు దండగా మన ఊరిలో ప్రభుత్వ బడి ఉండగా పిల్లలందరినీ చదివిద్దాం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దాం ఆడపిల్లలు చదువు దేశానికి వెలుగు ప్రభుత్వ పాఠశాల ప్రగతికి బాట నినాదాలు చేస్తూ తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే కృష్ణయ్య పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొని మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారని మీ పిల్లలు యొక్క పురోగతికి తోడ్పడాలని తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది ఉపాధ్యాయులు లోకనాథం శోభ గుణావతిగ్రామస్తులు గ్రామంలో ఇంటింటా తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు

# 'స్వచ్ఛ తిరుపతి' లక్ష్యంగా అంతర్జాతీయ వేదికపై తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రసంగం....




**రేణిగుంట మనం ఏప్రిల్ 21.:** స్వచ్ఛ తిరుపతి వైపు ముందడుగు తుడ చైర్మన్ సి. డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతిని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు మంగళవారం నాడు దక్షిణ కొరియాలోని యోసు నగరములో ప్రపంచ స్వచ్ఛ వాతావరణ నగరాల సంస్థ నిర్వహించిన రెండు రోజుల సదస్సులో పాల్గొన్న సందర్భంగా తెలిపారు. ఈ లక్ష్యసాధనకై ప్రపంచంలోని వివిధ దేశాలలోని ఉత్తమ నిర్వహణ పద్ధతులు, సాంకేతికను అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సలహా యిచ్చినట్టు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ రాష్ట్రంగా తీర్చిదిద్దే సమగ్ర వ్యూహములో భాగంగ 2024ఆంధ్రప్రదేశ్ సమగ్ర స్వచ్ఛ ఇంధన విధానాన్ని ప్రకటించారని వివరించారు. ఇందులో సౌర, పవన, జీవ ఇంధనాలతో సహా 6 ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించేకి పెద్ద ఎత్తున ప్రోత్సాహాలను రాష్ట్ర ప్రభుత్వము యిస్తున్నట్లు తెలిపారు. ఏకగవాక్ష అనుమతులు, సబ్సిడీలు, ప్రత్యేక ఆర్థిక మండల్లి మొదలగునవి ఇందులో భాగమని తెలిపారు. తిరుపతి జిల్లాలోని కందులవారి పల్లె పంచాయతీని కాలుష్యరహిత గ్రామంగా తీర్చిదిద్ది ఆదర్శ గ్రామంగా నిలిచిందని తెలిపారు. దీనిలో భాగంగా గృహవసరాలు, త్రాగునీరు, సాగునీటికి 100% సౌర విద్యుత్ ను వాడడము, ఇంటింటి చెత్త సేకరణకు బ్యాటరీ వాహనాలు వాడడము, వెర్మి కంపోస్ట్, బిందుసేద్యము, 90 వేల మొక్కలు పెంపకము మొదలగు సమగ్ర విధానాలను పాటిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమములో తుడ వైస్ చైర్మన్ ఆర్.గోవిందరావు తో సహా వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నట్టు ఆయన తెలిపారు.

# రేణిగుంట రైల్వే అండర్ బ్రిడ్జి "ప్రత్యామ్నాయ మార్గం కు అనుమతి" ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ కు వామపక్ష పార్టీలు వినతి పత్రం!



**రేణిగుంట మనం ఏప్రిల్ 21 :** రేణిగుంట ప్రధాన రహదారిపై రైల్వే అండర్ బ్రిడ్జి పనులు కారణంగా మూసివేతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రత్యేకంగా చూపిన శనివారం సంత మార్గంలో గేట్ సమస్యతో ట్రాఫిక్ పెరిగి వాహనదారులకు రాకపోకలకు ఒక గంట పైగా సమయం పడుతున్నదని, స్కూటర్, ఆటో, కారు, అంబులెన్స్ వంటి చిన్న వాహనాలు అత్యవసరంగా వెళ్లడానికి 'జో కంపెనీ' ఉత్తరం వైపు ద్వారం నుండి రైల్వే ఐదు ఖనాల అండర్ బ్రిడ్జి మార్గం ద్వారా శ్రీనివాస కాలేజీ చెక్పోస్ట్ సర్కిల్ కు వెళ్లడానికి వాహనాలు రాకపోకలకు ఐదు నిమిషాలు సమయం సరిపోతుందని రేణిగుంట పట్టణంలో ఏర్పడిన ట్రాఫిక్ సమస్యను, ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని రేణిగుంట వామపక్ష పార్టీలు సిపిఎం పార్టీ, సిపిఐ పార్టీ, గ్రామ పెద్దలు సహకారంతో రేణిగుంట కు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు కొరకు ఏప్రిల్ 19న "శ్రమదానం కార్యక్రమం" ద్వారా రహదారిని రైల్వే అండర్ బ్రిడ్జి ఇరువైపులా ఏర్పాటు చేసిన రోడ్డు మార్గం నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వారిది క్రింద నుండి వాహనాలు వెళ్లేందుకు ఉన్నతాధికారులు పరిశీలించి అనుమతులు ఇవ్వాలని తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కు మంగళవారం నాడు మరిగుంట నేషనల్ హైవే రోడ్డు సర్కిల్ వద్ద వామపక్ష పార్టీలు, గ్రామ పెద్దలు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే అధికారులు వెళ్లి పరిశీలించమని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రేణిగుంట ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సిఐటియు మండల కన్వీనర్ కాన్జెరి సెల్వరాజ్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వైయస్ మణి, ఏఐటీయూసీ కార్యదర్శి కార్తీక్, రేణిగుంట మాజీ సర్పంచ్ నగేష్, గ్రామస్తులు లోకయ్య పాల్గొన్నారు.

# తహసీల్దార్ రాజశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలసిన టీడీపీ నాయకులు.



**ఏర్పేడు, ఏప్రిల్ 21,మనం న్యూస్.** సత్యవేడు మండలం నుంచి బదలీ పై ఏర్పేడు మండలరెవెన్యూ అధికారిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న రాజశేఖర్ ని ఏర్పేడు మండల టీడీపీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. టీడీపీ మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పేరం ధనంజయులు నాయుడు, మడిబాక గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాయపనేని రవి నాయుడు, ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వక కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండల ప్రజలకు, అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ సేవలు అందిస్తానని తెలిపారు. భూ సంబంధిత సమస్యలు, వారసత్వ పట్టాలు, రైతులకు సంబంధించిన అంశాలను వేగంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు.

# ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ సేవలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి



**చౌడేపల్లి ఏప్రిల్ 21 మనం న్యూస్ :** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి సందర్శించారు ఆయనకు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సాదరంగా ఆహ్వానం పలికారు అమ్మవారి దర్శన భాగ్యం అయిన తర్వాత మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారు తో పాటు శేష వస్త్రాలను అందించి గౌరవించారు కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయన కుటుంబం చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు గురువారెడ్డి తెలిపారు ఆలయం అధికార అర్చక సిబ్బంది చౌడేపల్లి లైబ్రేరియన్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చీకట్లో కూరగాయల సంత వెలుగుల కోసం ఎదురుచూపులు..



**పుత్తూరు,ఏప్రిల్,21, మనం న్యూస్** :పుత్తూరు పట్టణంలో ప్రతి మంగళవారం మార్కెట్ యార్డ్ సభ్యులు అధ్యక్షుల ఆధ్వర్యంలో కూరగాయల సంతను నిర్వహిస్తున్నారు. మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంతకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. సంత ఏర్పాటుతో పట్టణంలో ట్రాఫిక్ కొంతవరకు తగ్గిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.అయితే, మార్కెట్ యార్డులో సరైన లైటింగ్ లేకపోవడం సమస్యగా మారింది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చిన మహిళలు చీకటిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలు కొనేటప్పుడు సెల్‌ఫోన్ లైటింగ్ వేసుకునే పరిస్థితి వస్తోందని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికే సోలార్ లైటింగ్ స్టాండ్లు ఏర్పాటు చేసినప్పటికీ, అవి పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు చేసి, సంతను ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మార్చాలని కోరుతున్నారు.

# వైఎస్ఆర్సీపీ చొరవతో గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం



**పుత్తూరు, ఏప్రిల్ 21, మనం న్యూస్ :** పుత్తూరు మండలం తడుకు పంచాయితీ మజ్జిగగుంట ఎస్టీ కాలనీలో నివసిస్తున్న శివ కుమారుడైన గౌతమ్ కుమార్‌కు ఇటీవల ఊపిరితిత్తుల ఆపరేషన్ నిర్వహించబడిన విషయం తెలిసిందే. ఈ చికిత్సకు మాజీ మంత్రి ఆర్కే రోజా ఆర్థిక సహాయం అందించారు. ఆమె ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి ఇరువరం చిరంజీవి గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు అర్జీ సమర్పించి బాధిత కుటుంబానికి మరింత సహాయం అందేలా చర్యలు చేపట్టారు. దీనికి స్పందించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఈఎంఎఫ్ నిధుల నుండి రూ.10,000లను బాధిత కుటుంబానికి అందజేశారు. నగరి మండల వైఎస్ఆర్సీపీ ఎస్టీ సెల్ కూడా ఈ కుటుంబానికి తోడ్పాటు అందించడం విశేషం. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు అన్నలోకనాథం, కార్యదర్శి బి. మస్తాన్, స్టేట్ ఎస్సీ సెల్ కార్యదర్శి వై. గంగాధరం, ఉమా ప్రకాష్, వై. ఈశ్వరయ్యతో పాటు వైఎస్ఆర్సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అందిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది.

# మహిళలకు పీఎం మోదీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు.

## డా. ఎస్. బత్తయ్య నాయుడు.



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 21,మనం న్యూస్.** మహిళలకు సముచిత స్థానం కల్పించి వారిని గౌరవించడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని పీఎం మోదీ ప్రభుత్వం మహిళకు చేసిన మేలు ఏమీ లేదని ఏపీ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు అన్నారు. మంగళవారం అయన విలేకరుల తో మాట్లాడుతూ ఈనెల 16 ,17, తేదీల్లో మోడీ ప్రభుత్వం పార్లమెంట్లోరాజ్యాంగంలోని ఆర్టికల్ 31ని మార్పు చేసి మహిళా బిల్లును 33 శాతం అడ్డుపెట్టుకొని పునర్విభజన చేయాలని ప్రయత్నించి విఫ్లమయ్యారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు ఏ రోజు ఏమి చేసినా పాపాన పోలేదని 2023 వ సంవత్సరం మహిళా బిల్లును అన్ని పార్టీలుఆమోదించడం జరిగిందన్నారు.కానీ ఎన్డీఏ ప్రభుత్వం 12సంవత్సరాలుగా అధికారంలో ఉండి ఎందుకు చేయలేదని మోదీని ప్రశ్నించారు.లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మహిళా బిల్లును 2023 లోని ఆమోదించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 1993వ సంవత్సరంలో 33 శాతం మహిళలకు స్థానిక ఎన్నికలలో ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిభ పాటిల్ ని రాష్ట్ర మంత్రిగా చేయడం, పార్లమెంటు స్పీకర్ గా మీరా కుమారి ని చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రధాని పదవిని ఇందిరాగాంధీ ని చేయడం జరిగిందన్నారు. అలాగే సోనియా గాంధీ ని కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా చేయడం జరిగిందని మోదీ ఈరోజు తన ప్రధాని పదవికి రాజీనామా చేసి ఒక మహిళకి ప్రధాని పదవి ఇవ్వగలరా అని ప్రశ్నించారు.